**1.** శాసనసభ, కార్యనిర్వాహక వర్గాలు ఇచ్చే ఆదేశాలు రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా ఉంటే, న్యాయ సమీక్షాధికారంలో భాగంగా అవి చెల్లవని కొట్టివేస్తూ అంతిమ తీర్పు ఇచ్చే కోర్టు ఏది?
1) హైకోర్టు 2) జిల్లా కోర్టు
3) సుప్రీంకోర్టు 4) అంతర్జాతీయ న్యాయస్థానం

**2.** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(2) ప్రకారం, కేంద్ర మంత్రుల పదవీకాలమెంత?
1) 5 సంవత్సరాలు 2) 2 సంవత్సరాలు
3) రాష్ట్రపతి సంతృప్తి మేరకు అధికారంలో ఉంటారు
4) 6 నెలలు

**3.** పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించేది ఎవరు?
1) లోక్‌సభ స్పీకర్ 2) రాష్ట్రపతి
3) ప్రధానమంత్రి 4) ఏదైనా ఒక రాష్ట్ర గవర్నర్

**4.** డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఏ ప్రాథమిక హక్కును రాజ్యాంగ 'హృదయం, ఆత్మ'గా వర్ణించారు?
1) సమానత్వపు హక్కు
2) రాజ్యాంగ పరిహారపు హక్కు
3) ఆస్తి హక్కు
4) పీడనాన్ని నిరోధించే హక్కు

**5.** స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో పార్లమెంట్ ప్రథమ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1947 2) 1948 3) 1950 4) 1952

**6.** ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందని, ఉపరాష్ట్రపతి కాకుండానే రాష్ట్రపతి అయిన వ్యక్తి ఎవరు?
1) ఏపీజే అబ్దుల్ కలాం 2) ప్రతిభా పాటిల్
3) నీలం సంజీవరెడ్డి 4) ప్రణబ్ ముఖర్జీ

**7.** పంచాయతీరాజ్ వ్యవస్థ ఏ జాబితాలోకి వస్తుంది?
1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) ఏదీకాదు

**8.** భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను నియమించే అధికారాన్ని రాజ్యాంగం ఎవరికి కల్పించింది?
1) ప్రధానమంత్రి
2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3) రాష్ట్రపతి 4) లోక్‌సభ స్పీకర్

**9.** ఏదైనా ఒక రాజకీయ పార్టీ లోక్‌సభలో 'ప్రతిపక్ష పార్టీ హోదా' పొందాలంటే ఆ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఎన్ని స్థానాలు పొందాలి?
1) 10% స్థానాలు పొందాలి
2) 20% స్థానాలు పొందాలి
3) 30% స్థానాలు పొందాలి
4) 40% స్థానాలు పొందాలి

**10.** ప్రభుత్వ ఖాతాల కమిటీ ఛైర్మన్‌ను ఎవరు నియమిస్తారు?
1) పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి
2) ప్రధానమంత్రి
3) రాజ్యసభ అధ్యక్షుడు 4) లోక్‌సభ స్పీకర్

**11.** భారత్‌లో 28 వ రాష్ట్రంగా ఏర్పడిన ఝార్ఖండ్ ఏ రాష్ట్రం నుంచి విడిపోయింది?
1) మహారాష్ట్ర 2) బిహార్
3) ఉత్తర్ ప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

**12.** కిందివాటిలో 'ఫజల్ అలీ' కమిషన్‌తో సంబంధం ఉన్న అంశం ఏది?
1) పంచాయతీరాజ్ వ్యవస్థ 2) రాజ్యాంగ రచన
3) రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ
4) ప్రాథమిక హక్కులు

**13.** కిందివాటిలో దిగువ కోర్టులను నియంత్రించడమే కాకుండా తీర్పుల్లో అవి చేసిన తప్పిదాలను కూడా సవరించే రిట్ ఏది?
1) కోవారంటో 2) సెర్షియోరరీ
3) మాండమస్ 4) ప్రొహిబిషన్

**14.** భారత రాజ్యాంగం రాజ్యాంగ అమలును పరిరక్షించే హక్కును ఎవరికి కల్పించింది?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) లోక్‌సభ స్పీకర్ 4) సుప్రీంకోర్టు

**15.** భారత పార్లమెంట్ అంటే...?
1) లోక్‌సభ 2) రాజ్యసభ
3) రాష్ట్రపతి 4) లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి

**16.** భారత రాజ్యాంగాన్ని 'న్యాయవాదుల స్వర్గం'గా పేర్కొన్న వారెవరు?
1) బి.ఆర్. అంబేడ్కర్ 2) సర్ ఐవర్ జెన్నింగ్స్
3) బాబూ రాజేంద్రప్రసాద్ 4) జాన్ లాక్

**17.** భారత కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ పదవిని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
1) అమెరికా 2) రష్యా 3) బ్రిటన్ 4) కెనడా

**18.** ఏ దేశ రాజ్యాంగాన్ని అతి పెద్దదిగా పేర్కొంటారు?
1) మలేషియా 2) ఫ్రాన్స్
3) ఆస్ట్రేలియా 4) భారత్

**19.** భారతదేశ 'సమాఖ్య' వ్యవస్థను ఏ విధంగా వర్ణించవచ్చు?
1) బలహీన సమాఖ్య 2) అర్ధ సమాఖ్య
3) అత్యంత బలమైన సమాఖ్య
4) స్వచ్ఛంద సమాఖ్య

**20.** పార్లమెంట్‌లో భాగమైన రాజ్యసభకు, లోక్‌సభకు రాష్ట్రపతి వరుసగా ఎంతమంది సభ్యులను నామినేట్ చేస్తారు?
1) 12, 2 2) 2, 2 3) 2, 12 4) 12, 12

**21.** పంచాయతీరాజ్ వ్యవస్థను మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) పంజాబ్ 4) రాజస్థాన్

**22.** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బిల్లు ఆర్థిక బిల్లా? కాదా? అని నిర్ధారించేదెవరు?
1) సెక్రటరీ జనరల్ 2) రాష్ట్రపతి
3) స్పీకర్ 4) సుప్రీంకోర్టు

**23.** భారత యూనియన్ అంటే...
1) 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల కలయిక
2) 25 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల కలయిక
3) 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల కలయిక
4) 27 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల కలయిక

**24.** 1952 లో మొదటిసారిగా ఏర్పడిన లోక్‌సభకు డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైంది ఎవరు?
1) కృష్ణమూర్తిరావు 2) జి.ఎం.సి. బాలయోగి
3) గణేశ వాసుదేవ మౌలాంకర్
4) అనంతశయన అయ్యంగార్

**25.** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఉద్దేశం ఏమిటి?
1) రాష్ట్రంలో పనిచేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల కోసం
2) రాష్ట్రం అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడానికి రెవెన్యూ అకౌంట్‌లో ఏర్పడే లోటును సరిదిద్దడానికి
3) రాష్ట్రాల ప్రణాళికేతర, ప్రణాళిక వ్యయాన్ని భరించడం
4) ఎలాంటి ఉద్దేశం లేదు

**26.** 'ఫోర్త్ ఎస్టేట్' అంటే...
1) హైకోర్టుల సముదాయం 2) పత్రికా రంగం
3) రాష్ట్ర కేబినెట్ మంత్రుల బృందం
4) అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి

**27.** పదవిరీత్యా రాజ్యసభకు అధ్యక్షుడిగా వ్యవహరించేది ఎవరు?
1) స్పీకర్ 2) రాష్ట్రపతి
3) ఉపరాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

**28.** గ్రామ సర్పంచ్‌ను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవడానికి ఒక వ్యక్తికి ఉండాల్సిన కనీస వయసెంత?
1) 18 సంవత్సరాలు 2) 20 సంవత్సరాలు
3) 21 సంవత్సరాలు 4) 15 సంవత్సరాలు

**29.** సాధారణంగా ఏదైనా రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైన పక్షంలో ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించవచ్చని పేర్కొన్న రాజ్యాంగ నిబంధన ఏది?

appscgroup.blogspot.com

★ ప్రాంతీయ మండలి (జోనల్ కౌన్సిల్) అధ్యక్షుడిగా వ్యవహరించేదెవరు? *జవాబు: 2*

1) రాష్ట్రపతి నామినేట్ చేసిన ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి
2) పదవిరీత్యా హోంమంత్రి
3) రాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

★ అంటరానితనాన్ని నిషేధించినట్లు తెలిపే రాజ్యాంగ ఆర్టికల్ ఏది? *జవాబు: 3*

1) 15 వ ఆర్టికల్ 2) 44 వ ఆర్టికల్ 3) 17 వ ఆర్టికల్ 4) 42 వ ఆర్టికల్

---

1) 354 2) 352
3) 360 4) 356

**30.** స్వతంత్ర భారతదేశానికి మొదటి గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ మౌంట్ బాటన్
2) లార్డ్ మెకాలె
3) జనరల్ డయ్యర్ 4) వేవెల్

**31.** ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) జస్టిస్ ఈశ్వరయ్య 2) నశీం అహ్మద్
3) హెచ్.ఎల్. దత్తు 4) ఆర్.ఎం. లోథా

**32.** ప్రస్తుతం అమల్లో ఉన్న (2012-17) పంచవర్ష ప్రణాళిక ఎన్నోది?
1) 12 వ పంచవర్ష ప్రణాళిక
2) 11 వ పంచవర్ష ప్రణాళిక
3) 13 వ పంచవర్ష ప్రణాళిక
4) 10 వ పంచవర్ష ప్రణాళిక

**33.** భారత ఖజానాకు కాపలాదారుగా వ్యవహరించేదెవరు?
1) అటార్నీ జనరల్
2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
3) సొలిసిటర్ జనరల్ 4) అడ్వకేట్ జనరల్

**34.** రాష్ట్ర ఆగంతుక నిధి నిర్వహణా బాధ్యత ఎవరిది?
1) గవర్నర్ 2) ముఖ్యమంత్రి
3) రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు
4) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**35.** మనదేశ రాజ్యాంగం ప్రకారం ఒక దేశంపై యుద్ధాన్ని లేదా శాంతిని ప్రకటించే అధికారం ఎవరికి ఉంది?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) రక్షణ శాఖ మంత్రి 4) హోంశాఖ మంత్రి

**36.** మన దేశ పార్లమెంటరీ పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో రాజ్యాధినేత ఎవరు?
1) వారసత్వ అధికారిక వ్యక్తి 2) నామినేటెడ్ వ్యక్తి
3) ప్రజలు పరోక్షంగా ఎన్నుకున్న ప్రతినిధి
4) పైవారిలో ఎవరైనా ఉండొచ్చు

**37.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు వేయడానికి ఉండాల్సిన కనీస వయసును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు?
1) 60 వ సవరణ 2) 61 వ సవరణ
3) 44 వ సవరణ 4) 66 వ సవరణ

**38.** రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను నియమించేది ఎవరు?
1) రాష్ట్ర గవర్నర్
2) ప్రధానమంత్రి
3) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**39.** హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలు దేన్నుంచి చెల్లిస్తారు?
1) రాష్ట్ర ఆగంతుక నిధి
2) భారతదేశ ఆగంతుక నిధి
3) భారతదేశ సంఘటిత నిధి
4) రాష్ట్ర సంఘటిత నిధి

**40.** పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో మంత్రులను ఎవరు నియమిస్తారు?
1) ప్రభుత్వాధినేత
2) తన విచక్షణ మేరకు రాజ్యాధినేత
3) ప్రభుత్వాధినేత సిఫారసు మేరకు రాజ్యాధినేత
4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**41.** భారత రాజ్యాంగం ప్రకారం కింది హక్కుల్లో ఏ హక్కును అత్యవసర పరిస్థితుల్లో తొలగించడానికి వీల్లేదు?
1) వాక్‌స్వాతంత్ర్య హక్కు 2) జీవించే హక్కు
3) స్వేచ్ఛా హక్కు 4) ప్రైవసీ

**42.** 'లోక్‌సభ'కు ఎక్కువమంది ప్రజాప్రతినిధులు ఏ రాష్ట్రం నుంచి ఎన్నికవుతారు?
1) మధ్యప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఉత్తర్ ప్రదేశ్ 4) రాజస్థాన్

appscgroup.blogspot.com

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-3 | 10-4 | 19-2 | 28-1 | 37-2 |
| 2-3 | 11-2 | 20-1 | 29-4 | 38-1 |
| 3-1 | 12-3 | 21-4 | 30-1 | 39-4 |
| 4-2 | 13-2 | 22-3 | 31-3 | 40-3 |
| 5-4 | 14-4 | 23-3 | 32-1 | 41-2 |
| 6-1 | 15-4 | 24-4 | 33-2 | 42-3. |
| 7-1 | 16-2 | 25-2 | 34-1 | |
| 8-3 | 17-3 | 26-2 | 35-1 | |
| 9-1 | 18-4 | 27-3 | 36-3 | |